# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 62, EDITOR:CHERUKU UPENDAR, DATE : TUESDAY 27 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 62, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : మంగళవారం 27 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## తెలంగాణలో పాఠశాలలకు సెలవు!

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం పాఠశాలల బంద్‌కు అఖిల భారత విద్యార్థి సంఘం (ఏబీవీపీ) ప్రశాంతంగా ముగిసింది. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ ప్రయివేటు, కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ నేడు

మిగతా 2లో...

# వేడెక్కిన టికెట్ల వ్యవహారం

- 25 మంది ఎమ్మెల్యేలపై కేసీఆర్ అసంతృప్తి
- అధికారమే సంకల్పంగా వ్యూహం
- పలు నియోజకవర్గాల్లో బుజ్జగింపులకు రెడీ



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

బీఆర్ఎస్ లో టికెట్ల వ్యవహారం హీటెక్కింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల హడావుడి తగ్గగానే ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారు. ఈ ఏడాది జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి ఎలాగైనా ముచ్చటగా మూడో సారి కూడా అధికారంలోకి రావాలన్న సంకల్పంతో ఆయన పార్టీ వ్యవహారాలపై సీరియస్‌గా దృష్టి సారించారు. పార్టీలో అసమ్మతిని, అసంతృప్తులను బుజ్జగించడమో, వీలు కాకపోతే సాగనంపడమో చేయడానికి అవసరమైన కసరత్తులు ప్రారంభించారు. ఇందులో భాగంగా ఇక పార్టీ నాయకులతో ప్రగతి భవన్ లో వరుస భేటీలకు సమాయత్తమౌతున్నారు. ముఖ్యంగా సిట్టింగులకు పార్టీ టికెట్ల విషయంలో ప్రజలలో వారికి ఉన్న ఆదరణ, పని తీరు వంటివి పరిగణనలోనికి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని కేసీఆర్ గట్టిగా నిర్ణయించుకున్నారు. ఇప్పటికిప్పుడైతే ఓ పాతిక మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు.ఆ పాతిక మందిపైనా వారి వారి నియోజకవర్గాలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమౌతోంది. అలాగే పార్టీ వర్గాలు, శ్రేణులూ కూడా వారికి టికెట్ ఇస్తే పని చేసేది లేదని ఖరాకండీగా చెప్పేశారని కూడా బీఆర్ఎస్ వర్గాలలో చర్చ

మిగతా 2 లో...

## మోడీకి ఘన స్వాగతం



న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు

ఆరు రోజుల అమెరికా, ఈజిప్టు పర్యటన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌కు చేరుకున్నారు. పర్యటనలో భాగంగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఢిల్లీ విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి మీనాకాశీ లేఖి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వాగతం పలికారు. ఢిల్లీకి చెందిన బీజేపీ నేతలు, పార్టీ ఎంపీలు హర్ష వర్ధన్, హన్స్ రాజ్ హన్స్, గౌతమ్ గంభీర్ కూడా ప్రధానికి స్వాగతం పలికేందుకు వచ్చారు. ప్రధాని మోదీ వచ్చీ రాగానే.. దేశంలో ఏం జరుగుతోందంటూ జేపీ నడ్డాను ప్రశ్నించినట్లు అక్కడకు వెళ్లిన పార్టీ నాయకులు తెలిపారు. "దేశంలో ఏం జరుగుతోందని ప్రధాని మోదీ జేపీ నడ్డాను అడిగారు. దీనిపై స్పందించిన నడ్డా.. తొమ్మిదేళ్ల బీజేపీ పాలనలో సాధించిన అభివృద్ధి గురించి వివరిస్తూ నేతలంతా ప్రజలకు దగ్గర అవుతున్నారని చెప్పారు. అలాగే ప్రధాని

మిగతా 2లో...

## కాంగ్రెస్‌లో జోష్యం... కమలంలో నైరాశ్యం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ కమలం వికాసం మాట దేవుడెరుగు వాడిపోకుండా చూసుకోవడానికే నానా తంటాలూ పడుతోంది. కర్నాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడడానికి ముందు వరకూ తెలంగాణ తటాకంలో కమల వికాసం ఖాయమన్న భావన బీజేపీ రాష్ట్ర నాయకులలోనే కాదు. అధిష్ఠానంలో కూడా చాలా చాల గట్టిగా కనిపించేది. అయితే ఆ భావన కానీ, ఆ విశ్వాసం కానీ కర్నాటక ఎన్నికల ఫలితంతోనే మాయమైపోయినట్లుగా కనిపిస్తోంది. ఇతర పార్టీల నుంచి చేరిన అగ్రనేతలు, వచ్చినంత వేగంగా వెనక్కివెళ్లి పోవడానికి రెడీ అయిపోతుండటం, కొత్తవారు వచ్చి చేరే

మిగతా 2లో...

## తెలంగాణాలో లాభపడింది కేసీఆర్ కుటుంబమే..!

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో కేసీఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఫైర్ అయ్యారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మహా జన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాగర్ కర్నూల్‌లో నిర్వహించిన 'నవ సంకల్ప సభ'లో నడ్డా పాల్గొన్నారు. అక్కడి సభలో మాట్లాడిన నడ్డా.. తెలంగాణలో సీఎం కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్, కుమార్తె కవిత మాత్రమే హ్యాపీగా ఉన్నారన్నారు. ఎందరో ఆత్మబలిదానాల ఫలితంగా ఏర్పాటైన రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని మండిపడ్డారు."తెలంగాణ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ భారీ ఎత్తున నిధులు ఇచ్చారు.

మిగతా 3లో...

## బండెనక బండి కట్టి..! 750 కార్లతో మహారాష్ట్రకు కేసీఆర్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



500 కార్లు.. 2వేల మంది ప్రజా ప్రతినిధులు.. భారీ కాన్వాయ్‌తో సీఎం కేసీఆర్ రోడ్డు మార్గాన ప్రగతి భవన్ టూ మహారాష్ట్రకు సోమవారం బయలుదేరారు. సీఎం కేసీఆర్ వెంట బీఆర్ఎస్ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు సైతం మహారాష్ట్ర టూర్‌కు వెళ్తున్నారు. ప్రగతిభవన్ నుంచి రోడ్డు మార్గంలో మహారాష్ట్రకు వెళ్లనున్న కేసీఆర్‌ను.. భారీ కాన్వాయ్ ఫాలో అయ్యింది. కేసీఆర్‌తో పార్టీ

మిగతా 2లో...

## రైతుల ఖాతాల్లోకి డబ్బులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




అన్నదాతలకు ప్రతి సీజన్‌లో అందిస్తున్న పంట పెట్టుబడి సాయం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు బంధు సాయాన్ని జూన్ 26 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇక.. ఈ ఏడాది 70 లక్షల మంది రైతులకు రైతుబంధు అందనున్నట్లు కేసీఆర్ సర్కార్ తెలిపింది. గతేడాది కంటే 5 లక్షలమంది కొత్త లబ్దిదారులు పెరగనున్నట్లు వెల్లడించింది. అలాగే.. లక్షా 50 వేల మంది పోడు భూముల రైతులకు చెందిన సుమారు 4 లక్షల ఎకరాలకు కూడా రైతుబంధు జమ కానున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ వానాకాలం సీజన్‌లో మొత్తం 7,720 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఈ ఏడాది లబ్దిదారులు పెరగటంతో గతంలోకన్నా ప్రభుత్వంపై సుమారు 300 కోట్ల అదనపు భారం పడనుంది. 11వ విడతతో రైతుల ఖాతాల్లో ఇప్పటివరకు జమ అయిన రైతు బంధు నిధులు 72వేల 910 కోట్లకు చేరనున్నాయి. కోటి 54 లక్షల ఎకరాలకు సాయం అందుతోందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది.వానాకాలం రైతుబంధు నిధులు విడుదల చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ రైతాంగం పక్షాన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి. గతంలో

మిగతా 2లో...

## తెలంగాణలోనే షర్మిల రాజకీయం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి ఏపీలో షర్మిల రాజకీయాలు చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ అంశంపై వైఎస్ షర్మిల సోషల్ మీడియాలో పరోక్షంగా స్పందించారు. ఏపీకి వెళ్లే ప్రశ్నే లేదని తన స్పందన ద్వారా తేల్చి చెప్పారు. వైఎస్ షర్మిల రెడ్డి తన చివరి శ్వాస వరకు తెలంగాణ బిడ్డగా, తెలంగాణ కొరకు పోరాడుతూనే ఉంటుందన్నారు. వైఎస్ షర్మిల బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఘాటు విమర్శలు చేశారు. ఈ రెండు పార్టీలు గల్లీలు సిగపట్లు పట్టి, ఢిల్లీలో కౌగిలించుకుంటు న్యాయంటూ సెటైర్లు వేశారు. ఈ మేరకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఎండగడుతూ ట్విట్టర్‌లో సుదీర్ఘ పోస్టును షేర్ చేశారు షర్మిల. 'కుళ్లు కాయలను బంగారు సంచిలో దాచినా కంపు బయటపడదా ఏంటి? అలాగే ఉంది.. బీఆర్ఎస్, బీజేపీల అక్రమ మైత్రి. ఎంతదాచినా దాగదులే అన్నట్టు.. గల్లీలో సిగపట్లు, ఢిల్లీలో కౌగిలింతలు.. నిజం కాదని నిరూపించగలరా? బిహార్‌లో జరిగిన బీజేపీయేతర పక్షాల సమావేశానికి మీకు ఆహ్వానం ఎందుకు అందలేదో చెప్పే దమ్ముందా మీకు? బిహార్ సీఎం నితీష్ కుమార్ బీజేపీపై కేసీఆర్ తీరు సరిగా లేదని చెప్పేశారు. మరోవైపు శరద్ పవార్ అయితే ఏకంగా బీజేపీ , బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. ఇంకా మీ నాటకాలు దేనికి? తమిళనాడు మాజీ మంత్రిని ఎంత రాక్షసంగా అరెస్టు చేసారో చూసాం. మరి బలమైన సాక్ష్యాలున్నా యం టూ కవితను నాలుగుసార్లు ఆఫీసుల చుట్టూ తిప్పింది సీబీఐ. మరి ఆ తరువాత ఆమెను అరెస్టు ఎందుకు చేయదు? అసలు జాబితాలో ఆమె పేరే ఉండకపోవడ మేందో! ఆమె కడిగిన ముత్యమా, లేక మీది కుదిరిన బంధమా? తెలంగాణ మంత్రుల

మిగతా 2లో...

## గగన్ యాన్‌కు ఇస్రో ఏర్పాట్లు

నెల్లూరు- ప్రభాత సూర్యుడు



ఇస్రో మరో చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. తొలిసారి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఏడాది ఆగస్టు చివరి నాటికి అబార్ట్ మిషన్ నిర్వహించనుంది. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. శ్రీహరికోట వద్ద టెస్ట్ వెహికిల్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. క్రూ మోడల్, క్రూ ఎస్కేప్ సిస్టమ్

మిగతా 2లో...

## కాంగ్రెస్‌లో జోషం... కమలంలో నైరాశ్యం

(మొదటిపేజీ తరువాయి)

అవకాశాలు మృగ్యమైపోవడంతో తెలంగాణలో బీజేపీ పరిస్థితి మధ్యలో వచ్చిన వాపు మధ్యలోనే మాయమైపోయి.. రాష్ట్రంలో ఎక్కడ మొదలయ్యిందో అక్కడే ఉందన్న చందంగా మారింది. తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నుంచి బహిష్కృతులైన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు.. తమ కంటే ముందే పార్టీ నుంచి బహిష్కృతుడై బీజేపీ గూటికి చేరి ఉపఎన్నికలో ఆ పార్టీ నుంచి అభ్యర్థిగా విజయం సాధించి, బీజేపీలో కీలక స్థానంలో ఉన్న ఈటల రాజేందర్ దారిలోనే బీజేపీలో చేరుతారని అంతా భావించారు. పొంగులేటి, జూపల్లి కూడా తొలుత కేసీఆర్ ను గద్దె దించాలన్న తమ పంతం నెగ్గించుకోవాలంటే కమలం పార్టీయే సరైన ప్రత్యామ్నాయం అని భావించారు. అయితే పరిస్థితులను గమనించి, విశ్లేషించుకుని మనసు మార్చుకుని కాంగ్రెస్ పంచన చేరడమే మేలని నిర్ణయించుకున్నారు. అంతే కాదు.. బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ గా ఉన్న ఈటలకు సైతం వారు బీజేపీని వదిలి రావడమ మంచిదని సలహా కూడా ఇచ్చారు. ఆ విషయాన్ని ఈటలే స్వయంగా చెప్పారు.జూపల్లి, పొంగులేటి ల విషయాన్ని కాసేపు పక్కన పెడితే.. వేరే పార్టీల నుంచి బీజేపీ గూటికి చేరిన నాయకులకు ఆ పార్టీలో ఉక్కపోత తప్పడం లేదు. కరుడుగట్టిన హిందుత్వ పార్టీ ముద్ర ఉన్న బీజేపీలో ఇతర పార్టీల నుంచి రాజకీయ అవసరాల కోసం వచ్చి చేరిన వారికి ఊపిరి ఆడే పరిస్థితి ఉండదని ఈటల వంటి వారు ప్రైవేటు సంభాషణల్లో చెబుతున్నారు కూడా. సరే ఇక తెలంగాణ బీజేపీ విషయానికి వస్తే.. ఓ నాలుగు ఎంపీ సీట్లు, ఉప ఎన్నికలో విజయాలతో ఆ పార్టీ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం అన్న ధీమాను పెంచుకుంది. దక్షిణాదిలో బలం పెంచుకోవడానికి తెలంగాణను గేట్ వేగా భావించింది. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ను ఇరుకున పెట్టేందుకు కేసీఆర్ కుటుంబ అవినీతిని తెరమీదకు తెచ్చింది. ఊరూవాడా ఏకం అయ్యేలా మద్యం కుంభకోణంలో కవిత ప్రమేయంపై సీబీఐ, ఈడీలను మించి దర్యాప్తు చేసేసిన బీజేపీ నేతలు.. కర్నాటక ఫలితం తరువాత ఒక్క సారిగా చప్పబడిపోయారు. మద్యం కుంభకోణం కేసులో కవిత ప్రమేయంపై దర్యాప్తు మందగించిందో, నిలిచిపోయిందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. తెలంగాణ మంత్రి కేటీఆర్ కు కేంద్ర మంత్రుల అప్పాయింట్ మెంట్ లు అడిగీ అడగగానే దొరికేస్తున్నాయ్. తెలంగాణ కాంగ్రెస్ ముక్త లక్ష్యం కోసం బీఆర్ఎస్ ఉద్దేశ పూర్వకంగా బీజేపీకి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రంలో ఎదిగేందుకు దోహదపడిందన్న గత విమర్శలు ఇప్పుడు మళ్లీ తెరమీదకు వస్తున్నాయి. తన ప్రధాన ప్రత్యర్థి బీజేపీయే అన్న బీఆర్ఎస్ అధినేత ఇప్పుడు బీజేపీ ఊసే ఎత్తడం లేదు. కాంగ్రెస్ పుంజుకుంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ అన్న భయం, ఆందోళన ఇప్పుడు బీఆర్ఎస్ లో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

## గగన్ యాన్‌కు ఇస్రో ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లింగ్ పనులు ఇప్పటికే మొదలయ్యాయని వివరించారు. గగన్‌యాన్ యాత్రకు అబార్ట్ మిషన్ చాలా కీలకం. ఇందుకోసం మేం ప్రత్యేకంగా ఓ రాకెట్ తయారు చేశాం. అదే పరీక్షా వాహన్. ప్రస్తుతానికి ఇది శ్రీహరికోటలో ఉంది. క్రూ మోడల్, క్రూ ఎస్కేప్ సిస్టమ్‌ని దీనికి అసెంబుల్ చేస్తున్నారు. ఈ నెలాఖరికి ఫంక్షనల్ టెస్టింగ్‌కి అది రెడీ అయిపోతుంది. వైబ్రేషన్ టెస్టింగ్ కూడా చేస్తాం. ఆగస్టు నెలాఖరుకి అబార్టెడ్ మిషన్‌ని లాంఛ్ చేస్తాం. ఆ తరవాత విభిన్న అబార్ట్ కండీషన్లలో మిషన్‌ని రిపీట్ చేస్తాం"త్వరలోనే మానవరహిత మిషన్‌ని కూడా నిర్వహిస్తామని సోమనాథ్ వెల్లడించారు. దాన్ని కక్ష్యలోకి ప్రవేశ పెట్టిన తరవాత తిరిగి ఇక్కడ ల్యాండ్ అవ్వాలని అన్నారు. అయితే...ప్రస్తుతం మానవసహిత మిషన్‌కి మాత్రం చాలా సవాళ్లున్నాయని చెప్పారు. "గగన్‌యాన్ ప్రాజెక్ట్‌లో క్రూ మెంబర్స్ సేఫ్టీ అనేదే చాలా కీలకమైన విషయం. అదే పెద్ద సవాలు కూడా. ఇందుకోసమే మేం చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. క్రూ ఎస్కేప్ సిస్టమ్ డెవలప్ చేశాం. ఎమర్జెన్సీలో రాకెట్‌లోని వాళ్లు సేఫ్‌గా బయటకు రావడానికి వీలవుతుంది. ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు వెంటనే సిస్టమ్ అలెర్ట్ చేస్తుంది. ప్రపల్షన్ సిస్టమ్‌కి సిగ్నల్స్ అందుతాయి. క్రూ వెంటనే అక్కడి నుంచి బయటకు వచ్చేందుకు ఏర్పాట్లు ఉంటాయి. ఈ సిస్టమ్ పక్కాగా పని చేస్తుందా లేదా అన్నది టెస్ట్ చేయాలి. అన్నింటికీ ప్రిపేర్ అయిన తరవాతే మిషన్ మొదలు పెడతాం"ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగానికి సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ల్యాండర్, రోవర్, ఉపగ్రహానికి సంబంధించిన ఫొటోలను ఇస్రో ఇటీవలే విడుల చేసింది. జులై-12న ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంది. ఉమ్మడి నెల్లూరు జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి జులై-12న చంద్రయాన్-3 మిషన్ ప్రయోగిస్తారు. జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ఊాఒ౦- ఓ౧ ఎ౧ఎ నుండి చంద్రయాన్-3 మిషన్ ను అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. భూమిపై కాకుండా మరో ప్రదేశంలో తన వాహనాన్ని సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యాన్ని పొందడమే ఈ మిషన్ ఉద్దేశం. చంద్రయాన్-3లో స్వదేశీ ల్యాండర్ మాడ్యూల్ , ప్రొపల్షన్ మాడ్యూల్ తో పాటు రోవర్ ఉంటాయి. ఇది గ్రహాంతర మిషన్ లకు అవసరమైన కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేస్తుంది. ల్యాండర్ మాడ్యూల్ కు నిర్ణీత ప్రదేశంలో రోవర్ ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసే సామర్థ్యం ఉంటుంది.

## వేడెక్కిన టిక్కెట్ల వ్యవహారం

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతోంది. కేసీఆర్ కూడా ఆ పాతిక మందినీ మార్చే నిర్ణయానికి వచ్చేశారని అంటున్నారు. ఇక మిగిలిన నియోజకవర్గాలలో అసంతృప్తులను బుజ్జగించి వారికి పార్టీ విజయానికి కార్యోన్ముఖులుగా మార్చేందుకు కేసీఆర్ రెడీ అవుతున్నారనీ, ఒకటి రెండు రోజులలో విడతల వారీగా వివిధ నియోజకవర్గాల బాధ్యులు, కీలక నేతలతో వరుస భేటీలకు ఆయన సమాయత్తమౌతున్నారని అంటున్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఆగస్టు తరువాత ఎప్పుడైనా విడుదల కావచ్చునన్న అంచనాతో కేసీఆర్ పార్టీ వ్యవహారాలపై దృష్టి సారించారని అంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే లోగానే పార్టీకి మైలేజ్ పెరిగే విధంగా కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలన్న ఉద్దేశంతో కేసీఆర్ ఉన్నారనీ, అన్ని కార్యక్రమాలలోనూ ఎమ్మెల్యేలను భాగస్వాములను చేయడం ద్వారా వారికీ ప్రజలలో మైలేజ్ పెరిగే విధంగా కార్యాచరణ రూపొందించారనీ పార్టీ వర్గాలు చేబుతున్నాయి.

## మోడీకి ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

మోదీ పాలనలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని జేపీ నడ్డా వివరించారు." - బీజేపీ ఎంపీ మనోజ్ తివారీమరో బీజేపీ ఎంపీ పర్వేశ్ వర్మ మాట్లాడుతూ.. పార్టీ ప్రజావాణి కార్యక్రమం ఎలా కొనసాగుతోందని ప్రధాని మోదీ అడిగారని.. అందుకు తాము సమాధానాలు కూడా చెప్పామని వివరించారు.ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 20వ తేదీన అమెరికా పర్యటనకు బయలుదేరి.. న్యూయార్క్‌లో జూన్ 21వ తేదీన 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. యూఎన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుడు జో బిడెన్.. వైట్ హౌస్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ ఇద్దరు దేశాధినేతలు గురువారం రోజు చారిత్రాత్మక శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు.. గౌరవార్థం జో బిడెన్ వైట్ హౌస్‌లో డిన్నర్‌ను ఏర్పాటు చేశారు. ఈక్రమంలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో కలిసి డిన్నర్ చేశారు. అమెరికా ఫస్ట్ లేడీ జిల్ బైడెన్ కూడా మోదీకి ఆతిథ్యం ఇచ్చారు. దాదాపు 400 మంది అతిథులు ఈ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బైడెన్, మోదీ చాలా జోవియల్‌గా కనిపించారు. మోదీపై బైడెన్ ఓ జోక్ వేశారు. అది విని ప్రధాని మోదీ పగలబడి నవ్వారు. ఆల్కహాల్ తీసుకోకుండానే మోదీ డిన్నర్ ముగించేశారంటూ బైడెన్ అన్న మాటకు మోదీ గట్టిగా నవ్వారు. అంతే కాదు. తమ ఇద్దరికీ ఈ అలవాటు లేదని చెప్పారు. వీరిద్దరి భేటీలో రక్షణ, అంతరిక్షం, వాణిజ్యం వంటి కీలక రంగాల్లో సహకారం కోసం ఒప్పందాలు చేసుకున్నారు. అమెరికా పర్యటన ముగించుకుని శనివారం కైరో చేరుకున్న ప్రధాని మోదీకి విమానాశ్రయంలో ఈజిప్ట ప్రధాని మోస్తఫా మడ్ బౌలీ స్వాగతం పలికారు. మొదటి సారి ఈజిప్ట వెళ్లిన ప్రధాని.. ఆదివారం సాయంత్రం తన పర్యటనను ముగించుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసితో చర్చలు జరిపారు. అరబ్ దేశం అత్యున్నత గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది నైల్'ను ప్రధాని మోదీ అందుకున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సంబంధాలు, ప్రజల మధ్య సంబంధాలను మెరుగుపరచడంపై దృష్టి సారించి ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా చర్చలు జరిపారు. రెండు దేశాలు తమ సంబంధాన్ని "వ్యూహాత్మక భాగస్వామ్యం"గా పెంచుకున్నాయి. ప్రెసిడెంట్ ఎల్-సిసి మోడీకి ఈజిప్ట్ అత్యున్నత రాష్ట్ర గౌరవమైన 'ఆర్డర్ ఆఫ్ ది నైల్' అవార్డును ప్రదానం చేశారు. ప్రధాని మోదీకి లభించిన 13వ అత్యున్నత రాష్ట్ర గౌరవం ఇది.

## తెలంగాణలోనే షర్మిల రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

మీద ఈడీ దాడులుంటాయి, కానీ అరెస్టులు ఉండవు. కాళేశ్వరం మీద నేను నిరంతరం పోరాటం చేస్తున్నా బీజేపీ మంత్రులు పనికిమాలిన ప్రకటనలు చేస్తారు తప్ప చర్యలుండవు. ఇంతలో కేసీఆర్ బీజేపీని పెద్దమనసుతో క్షమించేసి సభాముఖంగా దాడులు చేయడం బంద్ చేస్తారు. ఆయన కుమారుడు ఆగమేఘాల మీద ఢిల్లీకి పోయి అమిత్ షాను కలుస్తాడు. బీజేపీ ముఖ్యమంత్రులు నెలల తరబడి ఎదురుచూస్తున్నా దొరకని అపాయింట్ మెంట్ గాలికంటే వేగంగా కేటీఆర్ కు దొరుకుతుంది. సమాజ్దార్ కో ఇషారా కాఫీ అన్నట్టు.. సిగ్గులేకుండా, ఆత్మలు అమ్ముకుని చేతులు కలుపుతున్న వీరి నీచక్రీడలను నాలుగు కోట్ల ప్రజలు గమనిస్తున్నారు. త్వరలోనే తెలంగాణ ప్రజలు వీరి స్నేహానికి బొందపెడతారు' అని ఘాటుగా విమర్శించింది షర్మిల.ఊహాజనిత కథలు కల్పిస్తూ, నాకు, తెలంగాణ ప్రజలమధ్య అగాధాన్ని సృష్టించే విఫల యత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పనిలేని,పసలేని దార్శనికులకు నేను చెప్పేది ఒకటనని.. తన రాజకీయ భవిత మీద పెట్టె దృష్టిని, సమయాన్ని కేసీఅర్ పాలనపై పెట్టాలని సూచించారు. అన్నివిధాలుగా కేసీఆర్ సర్కారు పాలనలో సర్వనాశనమైపోతున్న తెలంగాణ భవితమీద పెట్టండి. కేసీఆర్ కుటుంబం అవినీతిని ఎండగట్టండి. నా భవిష్యత్తు తెలంగాణతోనే, తెలంగాణలోనే, నా ఆరాటం, నా పోరాటం తెలంగాణ కోసమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లో విలీన వార్తను షర్మిల తన ప్రకటనలో ఖండించలేదు. కేవలం తాను ఏపీలో రాజకీయాలు చేస్తారని జరుగుతున్న ప్రచారాన్నే పరోక్షంగా ఖండించారు. తాను తెలంగాణలోనే ఉంటానంటున్నారు. వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయడంపై విస్తృతంగా చర్చలు జరుగుతున్నాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో ఆమె రాజకీయాలు చేయాల్సి వస్తే విలీనం అవసరం లేదని రేవంత్ రెడ్డి వ్యతిరేకిస్తున్నారు. ఏపీ పీసీసీ చీఫ్ గా వెళ్లాలంటున్నారు. రేవంత్‌తో పాటు ఎక్కువ మంది ఆమె ఏపీ కాంగ్రెస్ లో అయితే ఉపయోగం అని విశ్లేషిస్తున్నారు. కానీ షర్మిల మాత్రం తెలంగాణలోనే రాజకీయం చేస్తానంటున్నారు. షర్మిల పార్టీ పెట్టిన తర్వాత ఎ ఎన్నికలనూ పోటీ చేయలేదు. కొన్ని ఉపఎన్నికలు వచ్చినా సైలెంట్ గానే ఉన్నారు. మొదట్లో షర్మిల బీజేపీ వదిలిన బాణం అనుకున్నారు. కానీ కర్ణాటక ఎన్నికల తర్వాత అందరితో పాటు ఆమె కూడా మారిపోయారు. నిజానికి అందరి కంటే వేగంగాఆమె స్పందించారు. ఇలా ఫలితాలు వస్తున్న సమయంలోనే బెంగళూరులో డీకే శివకుమార్ తో సమావేశం అయ్యారు. తన సమావేశం గురించి తానే స్వయంగా బయట పెట్టారు. తర్వాత శివకుమార్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత మరోసారి కలిశారు. శివకుమార్ కు వచ్చే ఎన్నికల్లో దక్షిణాది తరపున కాంగ్రెస్ బాధ్యతలు ఇస్తున్నట్లుగా ప్రచారం జరగడంతో.. షర్మిల ప్రయత్నం అంతా కాంగ్రెస్ పార్టీతో జత కట్టడానికేనన్న వాదన బలపడింది. ఇటీవల రాహుల్ గాంధీ పుట్టిన రోజు నాడు కూడా ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. దీంతో విలీనం ఖాయమయిందని చెబుతున్నారు. వైఎస్ జయంతి రోజున ఇడుపుల పాయలో సోనియా, రాహుల్ నివాళులు అర్పించిన తర్వాత విలీన ప్రకటన చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఆమె ఏపీ రాజకీయాల్లోకి వెళ్తే కీలక మార్పులు ఉంటాయని విశ్లేషణలు వస్తూండటంతో.. తన రాజకీయం తెలంగాణలోనేనని ఆమె చెబుతున్నారు.

## తెలంగాణలో పాఠశాలలకు సెలవు!

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చింది. 'మన ఊరు మన బడి' పేరుతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామనన్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో విఫలమైందన్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమై 20 రోజులు కావస్తున్నా పాఠశాలలకు పుస్తకాలు, యూనిఫారాలు ఇంకా అందలేదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 15 వేల ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ, ఎంఈవో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో సరైన ఫీజుల అమలుకు ఫీజు నియంత్రణ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ రోజు జరిగే రాష్ట్ర వ్యాప్త పాఠశాలల సమ్మెకు విద్యార్థులు, తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు.

## బండెనక బండి కట్టి..! 750 కార్లతో మహారాష్ట్రకు కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యనేతలు మాత్రమే కాదు.. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయి చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ జిల్లా స్థాయి నేతలు కూడా బయల్దేరి వెళ్లారు. పూర్తిగా రోడ్డు మార్గంలోనే సాగనున్న ఈ పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు చేశారు బీఆర్ఎస్ నేతలు. హైదరాబాద్ నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న సోలాపూర్‌కు సాయంత్రం వరకు చేరుకునేలా చేరుకునేలా ప్లాన్ చేశారు. షోలాపూర్‌లో పలువురు నేతలు గులాబీ కండువా కప్పుకున్నారు. స్థానిక నాయకుడు భగీరథ్ బాల్కే.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు సమాచారం. షోలాపూర్ చేనేత కార్మికులతోనూ కేసీఆర్ కలిశారు. రాత్రికి షోలాపూర్‌లోనే బస చేసి ముఖ్యమంత్రి.. ఉదయం పండరీపూర్ చేరుకుని విఠలేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్ దారాశివ్ జిల్లాలోని శక్తి పీఠం తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. ఇప్పటికే మహారాష్ట్రలో దూకుడుగా ముందుకెళ్తున్న బీఆర్ఎస్ నాగ్‌పూర్‌లో ఇటీవలే పార్టీ ఆఫీస్‌ను కూడా ప్రారంభించుకుంది. తాజాగా కేసీఆర్ రెండ్రోజుల పర్యటనలో ఆధ్యాత్మిక కోణమే కనిపిస్తున్నా.. విరామ సమయాల్లో జరిగే రాజకీయ మీటింగులు, చర్చలు మహారాష్ట్ర బీఆర్ఎస్‌కు మరింత బలాన్నిస్తుందని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి. అంతేకాకుండా పలువురు మహారాష్ట్ర నేతలు కూడా సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరనున్నారు. మహారాష్ట్ర పర్యటన కోసం సీఎం కేసీఆర్ స్వయంగా 400 మంది ముఖ్యనేతలకు ఫోన్ చేసి పిలిపించినట్లు తెలుస్తుంది. దాదాపు 4 గంటలపాటు భారీ కాన్వాయ్‌లో పయనించి.. మధ్యాహ్నం ఒంటిగంటకు మహారాష్ట్రలోని ధారాశివ్ జిల్లా ఒమర్గాకు చేరుకున్నారు. ఒమర్గాలో మధ్యాహ్నం భోజనం చేస్తారు. సాయంత్రం 4.30కి సోలాపూర్ చేరుకొని.. రాత్రికి అక్కడే బస చేసి . మంగళవారం మళ్లీ తిరుగు పయనం కానున్నారు.

## రైతుల ఖాతాల్లోకి డబ్బులు

(మొదటిపేజీ తరువాయి)

మాదిరిగానే ఎకరాల వారీగా రైతుల ఖాతాల్లో రైతు బంధు డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ఈ సారి కొత్తగా రైతుబంధు సాయం తీసుకోనున్న రైతులు.. బ్యాంకు అకౌంటు వివరాలతో.. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా.. దేశంలో ఏడాదికి ఎకరాకు 10 వేలు సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టిస్తోందన్నారు. రైతులు, వ్యవసాయం పట్ల సీఎం కేసీఆర్‌కు ఉన్న ఆప్యాయతకు.. రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత కరెంట్, సాగునీటి సరఫరానే నిదర్శనాలని గుర్తు చేశారు నిరంజన్‌రెడ్డి. కాళేశ్వరంతో ఒక్క ఎకరా సాగులోకి రాలేదని విమర్శలు చేస్తున్న విపక్షాలు.. తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వానికి రాసిన లేఖలు చూసి కళ్లు తెరవాలన్నారు. బియ్యం సరఫరాపై కేంద్రం చేతులు ఎత్తేస్తే పొరుగు రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పథకాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ఖర్చు ఎంతయినా రైతు నష్టపోకూడదన్నదే కేసీఆర్ ఆలోచన అన్నారు మంత్రి నిరంజన్‌రెడ్డి.మొత్తంగా? ఆలస్యంగా తొలకరి జల్లులు మొదలు కావడంతో రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలో.. విత్తనాలు, ఎరువులు సమకూర్చుకుంటున్న రైతులకు రైతు బంధు సాయం ఖాతాల్లో జమ అవుతుండటం కాస్తా ఊరటనిస్తోంది.

## సంపాదకీయం

### డాలర్ తో

# దిగొస్తున్న బంగారం

భారత్‌లో బంగారానికి మంచి డిమాండ్ ఉంటుంది. అయితే, ప్రస్తుతం ఆషాఢ మాసం కొనసాగుతున్న క్రమంలో శుభ ముహూర్తాలు ఉండవు. పెళ్లిళ్లు ఉండనందున బంగారానికి కాస్త డిమాండ్ తక్కువగా ఉంటుంది. వెండి సైతం కొనుగోలు చేసేందుకు ఎక్కువగా మొగ్గు చూపరు. దీంతో ఈ ఆషాఢ మాసంలో ధరలు దిగివస్తుంటాయి. అయితే, ఈసారి అంతర్జాతీయ పరిణామాలు సైతం ధరలు దిగివచ్చేందుకు కారణమవుతున్నాయి. అమెరికా పెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీ రేట్ల పెంపు సూచనలు ఇవ్వడంతో డాలర్ పుంజుకుంటోంది. దీంతో బంగారం వంటి విలువైన ఖనిజాల ధరలు పడిపోతున్నాయి. దానికి తోడు ఇతర పెద్ద ఆర్థిక వ్యవస్థలు గల దేశాల కేంద్ర బ్యాంకులు సైతం కీలక పాలసీ రేట్లను పెంచుతుండడం ధరలు మరింత పడిపోయేలా చేస్తోంది. బంగారంపై సెంటిమెంట్‌ను తగ్గించడం కొనసాగిస్తున్నాయి. జూలో ఈ వారం విడుదలైన ఊహించిన దానికంటే ఎక్కువ ద్రవ్యోల్బణం డేటా ఫెడరల్ రిజర్వ్ ద్వారా దూకుడు రేటు పెంపు అంచనాలకు దారితీసిందిఫెడ్ తన పాలసీ సమీక్ష కోసం వచ్చే వారం సమావేశం కానుంది . ద్రవ్యోల్బణం సంఖ్యలు మరియు బలమైన జూ డాలర్ పసుపు మెటల్ యొక్క అవకాశాలను సమీప-కాలానికి అస్పష్టంగా చేసింది.ద్రవ్యోల్బణం బంగారం ధరల క్రింద పెద్ద మంటలను వెలిగించే ఒక ముఖ్యమైన అంశం. నిపుణులను విశ్వసిస్తే, ద్రవ్యోల్బణం తాత్కాలికంగా కనిపించడం లేదు మరియు ఇక్కడే ఉండేందుకు చాలా వరకు ఉంది.దిగజారిన పథాన్ని కొనసాగిస్తూ, బంగారం ధరలు ఈరోజు మరోసారి పడిపోయాయి మరియు ఆరు నెలల కనిష్టానికి చేరాయి. తాజా కాంట్రాక్ట్ కోసం గోల్డ్ ఫ్యూచర్స్ రూ. 49,200- స్థాయిలకు పడిపోయింది.వెండి ధరలు కూడా అదే బాట పట్టాయి. ఓఅచీలో సిల్వర్ యొక్క తాజా ఒప్పందం 0.3% తగ్గి రూ.56,200 స్థాయిలకు చేరుకుంది.భారత షేర్ మార్కెట్ పడిపోతున్న సమయంలో మరియు ద్రవ్యోల్బణ ఆందోళనలు ఉన్న సమయంలో, బంగారం బాగా రాణిస్తుందని ఆశించవచ్చు.అన్నింటికంటే, మార్కెట్ క్రాష్‌లకు వ్యతిరేకంగా బంగారం అద్భుతమైన రక్షణగా చరిత్రను కలిగి ఉంది బంగారం కోసం మీరు మాక్రో టెయిల్‌విండ్‌ల సమూహంపై స్వారీ చేసే ప్రయోజనం కూడా ఉంది.మొత్తం మీద, బంగారంలో పెట్టుబడి పెట్టడం అనేది 'తలలు మీరు గెలుస్తారు, మీరు ఎక్కువగా కోల్పోరు' అనే దృష్టాంతంగా ఉండాలి.ఇటీవలి అస్థిరత ఇన్వెస్టర్లను ఆందోళనకు గురి చేసింది. బంగారం కంటే వెండి ధరలు చాలా అస్థిరంగా ఉన్నాయి.గత ఒక సంవత్సరంలో బంగారం పనితీరును చూపే దిగువ చార్ట్‌ను నిశితంగా పరిశీలించండి.ఈ క్రమంలో బంగారం, వెండి రేట్లు కుప్పకూలుతున్నాయి.అంతర్జాతీయ మార్కెట్లో చూసుకుంటే అమెరికా డాలర్ పుంజుకుంటుండడంతో గోల్డ్, సిల్వర్ రేట్లు పడిపోతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 1927 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఒక ఔన్సుకు 22.58 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇండియన్ కరెన్సీ రూపాయి మారకం విలువ గ్లోబల్ మార్కెట్ చూసకుంటే ఇవాళ రూ.81.985 మార్క్ వద్ద ట్రేడవుతోంది.దేశీయంగా వెండి ధరలు భారీగా పడిపోతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ మార్కెట్లో చూసుకుంటే సిల్వర్ రేటు మళ్లీ పడిపోయింది. ఇవాళ కూడా కిలో వెండి రేటు రూ.200 తగ్గింది. గత 5 రోజుల్లో కిలోపై ఏకంగా రూ.3100 దిగివచ్చింది. ప్రస్తుతం ఢిల్లీలో కిలో రేటు రూ.70 వేల 900 పలుకుతోంది. ఇక హైదరాబాద్ మార్కెట్లో చూసుకుంటే వెండి ధర ఇవాళ స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి రేటు హైదరాబాద్‌లో రూ. 74 వేల 500 మార్క్ వద్ద ట్రేడవుతోంది.హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం రేటు ఇవాళ స్థిరంగా కొనసాగుతోంది. 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 54 వేల 250 వద్ద కొనసాగుతోంది. ఇక 24 క్యారెట్ల స్వచ్ఛమన పసిడి రేటు 10 గ్రాములకు రూ. 59 వేల 180 వద్ద ట్రేడవుతోంది. ఇక దేశ రాజధాని ఢిల్లీ మార్కెట్లో చూసుకున్నట్లయితే బంగారం ధర ఇవాళ స్థిరంగానే ఉంది. ప్రస్తుతం 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు ఢిల్లీలో రూ. 54 వేల 400 పలుకుతోంది. అలాగే 24 క్యారెట్ల మేలిమి బంగారం రేటు రూ. 59 వేల 330 వద్ద కొనసాగుతోంది.

### తెలంగాణాలో లాభపడింది

# కేసీఆర్ కుటుంబమే..!

(మొదటిపేజీ తరువాయి)

కానీ కేసీఆర్ తెలంగాణ అభివృద్ధి కాకుండా అడ్డుకున్నారు. తెలంగాణ వికాసం కోసం మోడీ ఎంతో కృషి చేశారు. రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులకు మోదీ ప్రభుత్వం రూ.4,400 కోట్లు మంజూరు చేసింది. మెగా టెక్స్‌టైల్స్ పార్కును కేటాయించాం. సికింద్రాబాద్-తిరుపతి మధ్య వందేభారత్‌ను ప్రారంభించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, రాష్ట్రంలో ఇండస్ట్రియల్ కారిడారర్లు ఏర్పాటు చేశాం. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. మోడీ నేతృత్వంలో భారత్ 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధి సాధించింది.మోడీ చేపట్టిన సంస్కరణలతో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది. దేశంలో పేదరికం 10 శాతం కన్నా తక్కువకు పడిపోయింది. ఉజ్వల, ఉజాలా పథకాలతో గ్యాస్ అందిస్తున్నాం. ఆయుస్మాన్ పథకంతో ఎంతోమందికి బీమా కల్పించాం. కరోనా, ఉక్రెయిన్ యుద్ధం వంటి సంక్షోభం తర్వాత ప్రపంచంలోని అన్ని దేశాల కన్నా మన దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా దూసుకెళ్లింది. భారత ప్రధాని మోడీని ది బాస్ అని వేరే దేశాధినేతలే కొనియాడుతున్నారు. అందరూ మోడీని హీరో.. గ్లోబల్ లీడర్ అంటుంటే.. కాంగ్రెస్ నేతలకు కడుపు మండుతుంది. " అని జేపీ నడ్డా వ్యాఖ్యనించారు.టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారిన ఈ పార్టీ అసలు పేరు 'భ్రష్టాచార్ రాక్షసుల సమితి' అని నడ్డా ఆక్షేపించారు. రైతులను పీడించి తమ జేబులను నింపుకోవడానికే ధరణి పోర్టల్ ఉందని అన్నారు. ధరణితో భారీ అవినీతికి పాల్పడుతున్నారని.. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేస్తామని నడ్డా సంచలన ప్రకటన చేశారు. బీఆర్ఎస్ పార్టీ పోర్టల్ కూడా బంద్ అవుతుందని వ్యాఖ్యనించారు. ధరణి పోర్టల్‌పై తాజాగా జేపీ నడ్డా చేసిన కామెంట్స్ తెలంగాణ పాలిటిక్స్‌లో కాక రేపుతున్నాయి.కొద్ది రోజుల క్రితం ధరణి పోర్టల్‌పై మట్లాడిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అది మంచి స్కీమ్ అని అన్నారు. కాకపోతే అందులో కొన్ని సమస్యలు ఉన్నాయిని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు తొలగించి ధరణిని కొనసాగిస్తామని చెప్పారు. ఇదిలా ఉండగానే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ప్రకటిచంటం ఆసక్తిరేపుతోంది. రాష్ట్ర అధ్యక్షుడు కొనసాగిస్తామని చెబుతుంటే.. జాతీయ అధ్యక్షుడు రద్దు చేస్తామని ప్రకటించారు. ఇలా నేతలు ధరణి పోర్టల్‌పై తలో మాట మట్లాడటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. జేపీ నడ్డా కామెంట్లపై బండి సంజయ్ తదుపరి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

### ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

# అందించడమే బీఆర్ఎస్ లక్ష్యం

**కోరుట్ల-ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు ప్రతి లబ్ధిదారుల ఇంటికి చేర్చడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం కోరుట్ల పట్టణంలోని 16వ వార్డు రహీం పురాలో మన ఇంటికే మన సంజయ్ అన్న కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ రాష్ట్ర నేత డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి లతో కలిసి ఇంటింటికి తిరుగుతూ వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వెంటనే పరిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును ఇంటింటా తిరుగుతూ అడిగి తెలుసుకున్నారు. వార్డులు పలువురు అనారోగ్య సమస్యతో ఉన్న వారిని వారి అనారోగ్య సమస్యను తెలుసుకొని వారికి ఉచిత ఆపరేషన్లు చేయిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరు డాక్టర్ సంజయ్ ని ప్రేమ ఆప్యాయాలతో ఆహ్వానించి శాలువాలతో పలువురు సత్కరించారు .కోరుట్ల పట్టణంలోని ప్రతి వార్డులో ఉన్న అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్,బీఆర్ఎస్ పట్టణ



అధ్యక్షుడు అన్నం అనిల్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్,మైనారిటీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఫాహీం, సీనియర్ నాయకులు బలిజ రాజారెడ్డి, బలిజ శివ ప్రసాద్, చిత్తరి ఆనంద్, చింతామణి ప్రభాకర్, చిట్యాల కరుణాకర్, సామల వేణుగోపాల్, పొట్ట సురేందర్, మేకల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర సమరయోధుడు

# కుటుంబానికి న్యాయం చేయాలి

**సంగారెడ్డి - ప్రభాత సూర్యుడు :** స్వాతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్ ఇచ్చిన పది ఎకరాల భూమిని వెంటనే ధరణిలో చేర్చాలని డిమాండ్ చేస్తూ సమాజ్ పార్టీ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు, ఆందోళనలు చేపట్టారు. పది ఎకరాల భూ పరిష్కారంలో నిర్లక్ష్యం వ హిస్తే స్వాతంత్ర సమరయోధుడు ఆశయాల మేరకు పనిచేస్తున్న 10 లక్షల మందితో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో డి.ఆర్.ఓ నగేష్‌కి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా స్వాతంత్ర సమరయోధుడు ఆశయాల కోసము తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచానికి ఆదర్శ రాష్ట్రంగా, అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, సంపూర్ణంగా పేదరికం నిర్మూలించిన రాష్ట్రంగా, తీర్చి దిద్దుట కోసం దేశభక్తి భావంతో నిరంతరం పనిచేస్తుంది అని అందుకు అధికారికంగా స్వాతంత్ర సమరయోధుడు కోవూరి మొగు లయ్య గౌడ్‌కి సిద్దాపురం గ్రామం, సర్కల్ కొండాపూర్, ఉమ్మడి మెదక్ జిల్లా( ప్రస్తుతం



సంగారెడ్డి జిల్లా)లో 10 ఎకరాల గైరాన్ భూమి, ఫైల్ నెంబర్ ం2/1113/60, సర్వే నంబర్ 267లో కేటాయించినారు అని తెలియజేస్తూ ఇట్టి విషయంలో కేంద్ర ప్రభుత్వం మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్యులు హరీష్ రావు , రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అదేవిధంగా ప్రజాస్వామ్యంలో కొనసా గుతున్న ప్రజల సంక్షేమం కోరే రాజకీయ పార్టీలు అన్నీ కూడా స్వాతంత్ర సమరయోధుడి ఆకాంక్షను నెరవేర్చుటలో భాగంగా అతనికి కేటాయించిన 10 ఎకరాల గైరాన్ భూమిని ఇప్పించుటలో సంపూర్ణ మద్దతును ప్రకటించాయి స్వాతంత్రం సాధించుకొని 75 సంవత్సరాలు గడిచిన కూడా 11 నెలల జైలు శిక్ష అనుభవించిన తన జీవితాన్ని త్యాగం చేసిన మహ నీయుడు స్వతంత్ర సమరయోధుడు కోవూరి మొగులయ్య గౌడ్‌కు న్యాయం జరగాలని అన్నారు.

# 30న పోడు భూముల పంపిణీ

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో జూన్ 30వ తేదీ నుంచి ఆదివాసీ గిరిజనులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుండి అదే రోజు సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వారి వారి జిల్లాలు, నియోజకవర్గాల్లో అదే రోజు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్నారు. పోడు పట్టాల పంపిణీ చేశాక.. వీరికి కూడా రైతుబంధు అందించనున్నారు. ఈ నెల 24 నుంచే పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రకటించినప్పటికీ.. కొన్ని అనివార్య కారణాలతో ఈ నెల 30 తేదీన పట్టాలు ఇవ్వాలని రీ షెడ్యూల్ చేశారు. జాతీయ ఎన్నికల కమిటీ రాష్ట్రంలో పర్యటిస్తుండడం, అందుకు సంబంధించి నిన్న ఇవ్వాల జిల్లా కలెక్టర్లకు శిక్షణాతరగుతులు నిర్వహిస్తుండడం.. అదే సందర్భంలో ఈ నెల 29న బక్రీద్ పండుగ కూడా ఉన్నాయి. ఈ కారణాలతో తొలుత ప్రకటించిన కార్యక్రమాన్నిజూన్ 30కి మార్పు చేసినట్లు అధికారులు తెలిపారు. జూన్ 30న నూతనంగా నిర్మితమైన ఆసిఫాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని నిర్మల్ మంచిర్యాల జిల్లాల కొత్త కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించారు. తాజాగా మిగిలిన ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎస్పీ కార్యాలయాన్ని ఈనెల 30న ప్రారంభించి బహిరంగ సభలో పాల్గొననున్నారు.పోడు పట్టాలు పొందిన వారికి సాధారణ రైతుల మాదిరిగానే రైతు బంధు పథకం కింద ఆర్థిక సాయం అందించాలని సీఎం కేసీఆర్ ఇదివరకే స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వమే బ్యాంకు అకౌంట్‌ను తెరిచి పోడు భూముల పట్టాల యాజమానులకు నేరుగా వారి ఖాతాల్లో రైతు బంధును జమ చేస్తుందని తెలిపారు. పోడు పట్టాలు అందుకున్న గిరిజన రైతుల బ్యాంకు అకౌంట్ల వివరాలను ఆర్థిక శాఖకు అందజేయాలని, దానిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను, ఆ శాఖ అధికారులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4లక్షల ఎకరాలకు పైగా 1.55 లక్షల మంది గిరిజనులకు పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో పరిశీలన జరిగింది. ఇందుకు సంబంధించి పట్టాలను కూడా అధికారులు సిద్ధం చేశారు.

# కాంగ్రెస్‌లో చేరికలు

**రాచకొండ - ప్రభాత సూర్యుడు :** పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జరిగాయి. అచ్చంపేట, వనపర్తి నియోజకవర్గాల నుంచి పలువురు కాంగ్రెస్ లో చేరారు. వనపర్తి, అచ్చంపేట,నియోజకవర్గం వంగూరు మండలానికి చెందిన పలువురు బీఆరెస్, బీజేపీ ల నుంచి కాంగ్రెస్ లో చేరారు. బీజేపీ, బీఆరెస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు.

### కేదార్‌నాథ్ యాత్రకు

# తాత్కాలిక బ్రేక్

**డెహ్రాడూన్- ప్రభాత సూర్యుడు**

ఉత్తరఖాండ్‌లో కేదార్‌నాథ్ యాత్ర గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి ఏడాది ఎంతో మంది భక్తులు అక్కడికి వెళ్లి దర్శించుకోవా లనుకుంటున్నారు. అయితే ఈ ఏడాది ఇటీవలే ఈ యాత్ర మొదలైంది. అయితే ప్రస్తుతం అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు కూడా భారీ వర్షాల తీవ్రత ఎక్కువయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చ రించారు. ఈ క్రమంలో ఉత్తరఖాండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం కొనసాగుతున్న కేదార్‌నాథ్ యాత్రను తాత్కలికంగా నిలిపి వేసింది. మళ్లీ ఉత్తర్వులు జారీ చేసేవరకు యాత్రకు వచ్చేవారని ఎవరిని కూడా అనుమించవద్దని సీఎం పుష్కర్ సింగ్ ధామి ఆదేశించారు. అయితే ఇప్పటికే కేదార్‌నాథ్ యాత్రకు బయలుదేరుతున్న యాత్రికు లను అధికారులు సోన్‌ప్రయాగ ప్రాంతం వద్దే అడ్డుకున్నారు. అలాగే వారు ఉండేందుకు తాత్కలిక ఏర్పాట్లు కూడా చేసినట్లు రుద్రప్రయాగ కలెక్టర్ మయూర్ దీక్షిత్ వెల్లడించారు. అంతే కాదు కేవలం కేదార్‌నాథ్, రుద్రప్రయాగ ప్రాంతాల్లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. వీటి ప్రభావంతో వరదలు కూడా వచ్చే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దీంతో సహాయక బృందాలు, పోలీసులు అధికారులు వర్షాలు పడే ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి ఆదేశించారు

### నిరసన ఊరేగింపుల మధ్య
# వ్యాపారవేత్తల బంద్
#### గృహనిర్బంధాలు అక్రమ అరెస్టులుల మధ్య కేటీఆర్ పర్యటన




**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** నిరసన ఊరేగింపులు, వ్యాపారవేత్తల ఉప్పల బంద్, గృహనిర్బంధాలు అక్రమ అరెస్టులు, ముందస్తు అరెస్టులు, నడుమ సాగుతున్న కేటీఆర్ పర్యటన ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ పిలుపుమేరకు స్వచ్ఛందంగా ఉప్పల్లో ఒకవైపున ప్రజలు బంద్ పాటిస్తూనే మరొకవైపున మాట ఇచ్చి మాట తప్పిన కేటీఆర్ ఏ ముఖం పెట్టుకొని ఉప్పల్ కోస్తావు అని ప్రశ్నిస్తూ బిజెపి ఆధ్వర్యంలో ఊరేగింపు అడ్డుకున్న పోలీసులు ఘట్కేసర్ పీఎస్‌కి తరలింపు విలేకరులతో మాట్లాడుతూ అభివృద్ధి పనుల ప్రారంభ ముసుగులో కేటీఆర్ ఒక్కొక్క కంపెనీ ఉప్పల్ పారిశ్రామికవాడలో కొంటూ వస్తున్నాడని ప్రభాకర్ తీవ్రంగా ఆరోపించారుమిా మిషన్ కాకతీయ అమలు ఏమైంది నల్లచెరువు రామంతపూర్ పెద్ద చెరువు చిన్న చెరువు దుస్థితి చూడు అని నిలదీశారు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ భూగర్భ డ్రైనేజీ కొరకు 50 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

### ప్రభుత్వ పథకాలపై
# తల్లిదండ్రులకు అవగాహన



**తుగ్గలి - ప్రభాత సూర్యుడు :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు ప్రవేశపెట్టిన పథకాలపై తల్లిదండ్రులకు అధికారులు అవగాహన కల్పించారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని జడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు హాజరై మాట్లా డుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న జగనన్న విద్యా కానుక, మిడ్ డే మీల్స్ మరియు ఉచిత పుస్తకాల పంపిణీ వంటి పథకాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగాపలు, సూచనలను, సలహాలను వారు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో విద్యా కమిటీ చైర్మన్ మల్లికార్జున, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ లక్ష్యం
# జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి
#### బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ప్రారంభోత్సవం



**కోరుట్ల - పభాత సూర్యుడు :** ప్రభుత్వ పాఠశాలలలో బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ ప్రధాన లక్ష్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అన్నారు. సోమవారం పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది పుప్పాల లింబాద్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా ఆయన పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఆనంతరం నాయకులు, కార్య కర్తలతో ర్యాలీగావెళ్లి పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు, జిల్లా మైనారిటీ ఇంచార్జి మొహమ్మద్ ముజాహిద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ పార్టీ ముఖ్య లక్ష్యమని ఆన్నారు. ప్రతి ఒక కార్యకర్త పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మద్దిల నారాయణ, గుజ్జరి ప్రకాష్, కోల రాములు, ప్రభాకర్, ప్రశాంత్, తెడ్డు శేఖర్, శ్రీధర్, ప్రశాంత్, కిషోర్, రాందాస్ కరణ్, అఖిల్ పాల్గొన్నారు.

# విద్యార్థి సమగ్ర వివరాలు నమోదు చేయాలి డీఈవో జగన్మోహన్ రెడ్డి

**జగిత్యాల - ప్రభాతసూర్యుడు :**విద్యార్థుల సమగ్ర వివరాలను ఆన్ లైన్ నమోదు చేయాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి అన్నారు. విద్యార్థి, పాఠశాలకు సంబంధించిన సమగ్ర వివరాలను ఆన్ లైన్‌లో నమోదు కోసం ప్రభుత్వం అందించిన 543 ట్యాబ్‌లను ఉపాధ్యాయులకు సోమవారం జిల్లా విద్యాధికారి అందించారు. జిల్లా కేంద్రంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్‌లో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి హాజరై లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ప్రభుత్వం 543 ట్యాబ్‌లను సరఫరా చేసిందన్నారు. ఈ కార్యక్రమాన్ని 26 నుండి 27 రెండు విడతలగా జిల్లాలోని ఎంపిక చేసిన పిఎస్, యుపిఎస్ పాఠశాలలకు పంపిణీ ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు 270 ట్యాబ్ లను జిల్లా లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన టీచర్స్‌కి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, ప్లానింగ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, సంజీవ్, దేవేందర్ రెడ్డి, వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# హస్తిన బాట పట్టిన కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏం జరుగుతోంది

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ లో ఎన్నికల వేడి తారస్థాయికి చేరుకుంది. రెండు జాతీయ పార్టీల నేతలు ప్రస్తుతం ఢిల్లీలో మకాం వేసింది. కీలక నేతలంతా హస్తినకు చేరుకుని పార్టీ పెద్దలతో మంతనాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో చేరికలను ఎలా ప్రోత్సహించాలి.. పోయే వారిని ఎలా ఆపాలి.. పార్టీలోకి వచ్చే వారికి ఎలాంటి హామీలు ఇవ్వాలన్నదానిపై విస్తృతంగా చర్చలు జరుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో నేతల సందడి కనిపిస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ను కూడా హైకమాండ్ పిలిపించడంతో ఏం జరుగుతుందోనన్న ఆసక్తి ప్రారంభమయింది. తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలంతా ఢిల్లీ చేరుకున్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా నేతలంతా ఏఐసీసీ కార్యాలయంకు వెళ్లారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావులతో పాటు మరికొంత మంది ఇతర పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరాలని నిర్ణయించుకున్నారు. వీరందరూ రాహుల్ తో భేటీ కానున్నారు. ఈ సమావేశం కోసం.. అగ్రనేతలంతా ఢిల్లీకి చేరుకున్నారు. ముందు ముందు తెలంగాణలో ఎలాంటి రాజకీయ పరిస్థితులు ఉంటాయి.. గెలుపు కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలన్నదానిపై రాహుల్ గాంధీతో సమాలోచనలు జరిపే అవకాశం ఉంది. మరో వైపు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కూడా హైకమాండ్ ఢిల్లీకి పిలిపించింది. ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశంపై చర్చించే అవకాశం ఉందని చెబుతున్నారు. శనివారం వారిని బీజేపీ హైకమాండ్ ఆహ్వానం మేరకు ఢిల్లీకి వెళ్లి అమిత్ షా, నడ్డా మాట్లాడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈటల రాజేందర్ ఢిల్లీలోనే ఉండిపోయారు. ఆదివారం జేపీ నడ్డా తెలంగాణలోని నాగర్ కర్నూలు పర్యటనకు వచ్చారు. అయితే ఆ నేతలు మాత్రం తెలంగాణకు రాలేదు. మధ్యాహ్నం వరకు రాజగోపాల్ రెడ్డితో ఈటల మంతనాలు సాగించారు. ఆదివారం ఈ ఇద్దరు నేతలు తమ పార్టీ జాతీయాధ్యక్షుడి కార్యక్రమానికి కూడా హాజరుకాకుండా ఢిల్లీలోనే ఉండిపోవడంతో వివిధ రకాల ఊహాగానాలు చెలరేగాయి. పార్టీలో తమకు సరైన ప్రాధాన్యత ఉండడం లేదని, అందరినీ కలుపుకోకుండా ముందుకెళ్తే గెలుపు కష్టమని చెప్పినా హైకమాండ్ పట్టించుకోవడం లేదని పూర్తి స్థాయిలో హామీ కూడా రావడం లేదని వారంటున్నారు. వీరి అంశంపై హైకమాండ్ .. బండిసంజయ్‌తో చర్చించే అవకాశం ఉంది.ఎన్నికలు జగ్గర పడుతూ ఉండటంతో రెండు జాతీయ పార్టీల తెలంగాణ శాఖల్లో హడావుడి పెరుగుతోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ సారి పీఠం దక్కించుకోవాలని పోరాటం చేస్తున్న జాతీయ పార్టీల అగ్రనేతలు కూడా తమ స్థానిక నేతల్ని పరుగులు పెట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. వివిధ రకాల కార్యక్రమాలు అప్పగిస్తున్నారు. అదే సమయంలో ఇతర పార్టీల నుంచి బలమైన నాయకుల్ని ఆకర్షించేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. దీంతో వచ్చే కొద్ది రోజుల్లో రెండు పార్టీల్లోనూ కీలక నిర్ణయాలు ఉంటాయన్న ప్రచారం జరుగుతోంది.

# తొలిరోజు రైతుబంధు రూ.642.52 కోట్లు
#### 22 లక్షల 55,081 మంది రైతుల ఖాతాలలో జమ



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** రైతు బంధు పథకం కింద తొలిరోజు రూ.642.52 కోట్లు , 22 లక్షల 55,081 మంది రైతుల ఖాతాలలో జమ చేసామని మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన ప్రకారం రైతుబంధు నిధుల జమ ప్రారంభమయింది. ఎకరాల వారీగా ప్రతి రోజు రైతుల ఖాతాలలో నిధులు జమచేయడం జరుగుతుంది. రైతులు వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సూచనలను పాటించాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ కి, ఆర్థిక శాఖా మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలని మంత్రి అన్నారు.

# గడపగడపకు బిజెపి సంక్షేమ పథకాలు

**కమలాపూర్ - ప్రభాత సూర్యుడు :** మహాజన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా తీసుకొచ్చిన సంక్షేమ పథకాలను కమలాపూర్ మండలం లోని శంభునిపల్లి గ్రామంలో ప్రతి ఇంటికి( గడపగడపకు) ఈ కార్యక్రమాన్ని తీసుకువెళ్లి వారికి నరేంద్ర మోడీ తీసుకొచ్చిన పథకాలను వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు తమ పథకాలుగా చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ప్రజలు నమ్మరాదని కమలాపూర్ మండల బిజెపి అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ మోర్చా మండల అధ్యక్షులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులు పెండ్యాల తిరుపతిరెడ్డి, కనుకుంట్ల బ్రహ్మచారి, సీనియర్ నాయకులు గొంది, ఆదిరెడ్డి పిడిశెట్టి శ్రీనివాస్, వంగ కిరణ్, పెండ్యాల నవీన్ రెడ్డి, గువ్వాడ సంతాజి, గువ్వాడి హరికృష్ణ, తంగేళ్లపల్లి కృష్ణ, పోలింగ్ బూత్ సభ్యులు, పన్నా ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్య అధికారిణిగా
# డాక్టర్ జి.ప్రతిమ బాధ్యతలు స్వీకరణ

**తుగ్గలి -ప్రభాత సూర్యుడు :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య అధికారిణిగా డాక్టర్ జి.ప్రతిమను ప్రభుత్వం నియమి ంచింది. గతంలో ఇక్కడ పనిచేస్తున్న వైద్య అధికారిణి డాక్టర్ ద్రాక్షాయని సాధారణ బదిలీల్లో కర్నూల్ ప్రభుత్వ ఆసు పత్రికి బదిలీపై వెళ్లారు.దీంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,సఖినేటి మండలం, మోరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యఅధికారిణిగా పని చేస్తున్న డాక్టర్ జి.ప్రతిమను సాధారణ బదిలీల్లో భాగంగా తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య అధికారిణిగా ప్రభుత్వం నియమించింది.దీంతో సోమవారం డాక్టర్ జి ప్రతిమ కర్నూల్ లోని డిఎం అండ్ హెచ్ఓ కార్యా లయంలో రిపోర్ట్ చేసు కున్నారు. అనంతరం తుగ్గలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి ,కారిణిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ (డిడిఓ) ఆధ్వర్యంలో వైద్యాధికానిరి డాక్టర్ జి.ప్రతిమకు వైద్య సిబ్బంది స్వాగతం పలికారు.

# పిఆర్సి కమిటీ నియమించి
# తక్షణమే ఐఆర్ ప్రకటించాలి
#### యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

**కరీంనగర్ - ప్రభాత సూర్యుడు :**

ఈనెల 31 తో గత పిఆర్సి గడువు ముగుస్తుండడంతో జులై 1 న నూతన పిఆర్సి కమిటీని నియమించి ఉద్యోగులకు తక్షణమే ఐఆర్ ప్రకటించాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యూటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయుల బదిలీలపై కోర్టులో స్టే ఉన్నందున ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించి స్టేను తొలగించి, ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. లేదంటే ఎలాంటి ఆటంకాలు లేని పదోన్నతులైన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని, కేజీబీవీలో ఖాళీలు ఉన్నందున ఉపాధ్యాయులకు రెండో దఫా బదిలీలు అవకాశం కల్పించి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. యుఆర్ఎస్ లకు పక్కా భవనాలు ఏర్పాటు చేసి 10వ తరగతి వరకు అప్గ్రేడ్ చేయాలన్నారు. మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు గత పది సంవత్సరాలుగా బదిలీలు చేపట్టలేద న్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న 27 వేల పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.శాంతి కుమారి, గోల్కొండ శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జావేద్, ఉపాధ్యక్షులు భబిత, కోశాధికారి రాజమౌళి, కార్యదర్శులు రజిత, ఫహద్ ఆలీ, శ్రీలత రజిత, జిల్లా మరియు మండల కమిటీ బాధ్యులు,సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# విధుల్లో మంత్రి పువ్వాడ



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం సెక్రటేరియట్ లో తన విధుల్లో పాల్గొన్నారు. సోమవారం సీఎం కేసీఅర్ వెంట మహారాష్ట్రకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ అయన సూచనల మేరకు నేడు సెకరటేరియట్ లో సాధారణ విధుల్లో మంత్రి పువ్వాడ పాల్గొన్నారు. ఈ మేరకు పలుఫైల్స్ పై సంతకాలు చేశారు. రవాణా శాఖలో కొనసాగుతున్న సేవలు, నూతనంగా చేపట్టిన ఆన్లైన్ విధానం తదితర అంశాలపై తన పర్సనల్ సెక్రటరీ కిరణ్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLA-PURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICA-TION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com